

# సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 8


# పేదరికమే నా శత్రువు



- మిగితావారు రాజకీయ ప్రత్యర్థులే
- రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొంతమంది తనకు శత్రువులు ఉన్నారు అని ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. పేదరికమే నా శత్రువు, దీనిని పారితోలేందుకు ప్రయత్నిస్తాను. వెనుకబడిన తనాన్ని రూపు మాపుతా. తనకు ఎవ్వరు శత్రువులు లేరు. రాజకీయంగా ఉన్నవారంతా రాజకీయ ప్రత్యర్థులే అని ఆయన అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో యంవియస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతు ఎన్నిక సమయంలోనే రాజకీయాలు ఆ తరువాత అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడమే లక్ష్యం అన్నారు. ఫాంహౌస్‌లో ఉండే నడుము విరిగిన ప్రతిపక్షనేత తనకు ఏ విధంగాను శత్రువు కాదని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తికోసం రాష్ట్ర ప్రభుత్వ పరంగా పెద్ద ఎత్తున నిధులు కెటాయించడంతో పాటు నిర్దేశించిన సమయానికి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. గత టిఆర్‌యస్ ప్రభుత్వం పదేళ్ళ కాలంలో 20 లక్షల కోట్ల నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరిట 25వేల కోట్ల రూపాయలు కాంట్రక్టర్లకు చెల్లించి కమీషన్ నొక్కడమే తప్ప ఏ ఒక్క ఎకరాకు సాగునీటిని అందించిందిలేదు, ప్రాజెక్టులు కట్టింది లేదు అని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 1284 కోట్ల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. యంవియస్ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల ఏర్పాటు, శాశ్వత తాగునీటి పథకం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం కోసం తాను పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశానని గుర్తు చేశారు. నియోజకవర్గానికి 3500 చెప్పున ఇందిరమ్మ ఇళ్ళను

మిగతా 2లో







# రిజర్వేషన్‌లు ఖరారు

- ఐదు మున్సిపాలిటీలో ఛైర్మెన్ అభ్యర్థుల రిజర్వేషన్ విడుదల
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సమక్షంలో రిజర్వేషన్లు ఖరారు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఎన్నోరోజులుగా ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు చేశారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా పరిధిలో ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను డిప్ ద్వారా ఖరారు చేశారు.

**వనపర్తి మునిసిపాలిటీ రిజర్వేషన్లు :** వనపర్తి మునిసిపాలిటీ రిజర్వేషన్లు శనివారం ఖరారు అయ్యాయి. 1, 7, 12, 16, 22, 27, 29, 32, 33 వార్డులు జనరల్ మహిళలకు రిజర్వు కాగా... 2, 3, 10, 18, 19, 20, 21, 22 వార్డులు జనరల్ కు కేటాయించారు. 6వ వార్డు ఎస్టీ జనరల్ కు..8 వార్డు ఎస్టి మహిళకు కేటాయించారు. 4,5 వార్డులు ఎస్సీ జనరల్ కు,9వ వార్డు ,ఎస్సీ మహిళలకు కేటాయించారు. బీసీ మహిళలకు 11, 14, 15, 24, 28 వార్డులను కేటాయించగా.. బీసీ జనరల్‌కు 13, 17, 23, 25, 26, 31 వార్డులను కేటాయించారు.

**పెబ్బేరు మున్సిపాలిటీ రిజర్వేషన్లు:** పెబ్బేరు మున్సిపాలిటీ రిజర్వేషన్ వార్డులు 1,2,5,11 జనరల్ మహిళాలకు రిజర్వు కాగా,8,9 వార్డులు జనరల్ క్యాటగిరి,4 వ వార్డు ఎస్సి మహిళా, 6,7 వార్డులు ఎస్సి,10వ ఎస్టీ,11వవార్డు ఎస్టీ,12వ వార్డు బీసీ మహిళా,3వ వార్డు బీసీ లకు కేటాయించారు.

**కొత్తకోట మున్సిపాలిటీ రిజర్వేషన్ :** బి1,2,8, వార్డులు జనరల్,9 వ వార్డు జనరల్ మహిళా,

మిగతా 2లో

# మక్తల్‌లో నూతన కోర్టు ప్రారంభం

- ప్రతిఒక్కరికి కోర్టు న్యాయం చేస్తుంది
- కోర్టుకు కొత్త యువ న్యాయవాదులు రావాలి
- మక్తల్‌లో కోర్టు ప్రారంభించి మాట్లాడిన హైకోర్టు జడ్జిలు అనిల్ కుమార్ జూకంటి, మాధవి దేవి



**మక్తల్ సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరికి కోర్టు న్యాయం చేస్తుందని ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం మక్తల్‌లో జూనియర్ సివిల్‌జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి తోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



మిగతా 2లో

## పేదరికమే నా శత్రువు
(మొదటి పేజీ తరువాయి)



మంజూరు చేయడం జరిగింది. త్వరలో మహబూబ్‌నగర్‌కు ఐఐయం తీసుకొస్తాము అని ఆయన హామి ఇచ్చారు. ఈ సభలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిట శ్రీహరి, మహమ్మద్ అజహరోద్దీన్, ఎంపిలు డికె అరుణ, డా॥ మల్లురవి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎపి జితేందర్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా॥ చిన్నారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుళ్ళ కొత్వాల్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనూరుద్ రెడ్డి, జి. మధుసుదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి, ఈర్లపల్లి శంకర్, రాంమోహన్ రెడ్డి, మేఘూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లు ఖరారు
(మొదటి పేజీ తరువాయి)

3,10 వార్డులు బీసీ-జనరల్, 4వ వార్డు ఎస్టీ జనరల్, 5,7వార్డు బీసీ-మహిళా, 6వవార్డు ఎస్సి మహిళా,15 వార్డు ఎస్సి జనరల్, 10వ వార్డు బీసీ-జనరల్, 11,12,13 వార్డులు జనరల్ మహిళా, 14వ వార్డులు జనరల్ క్యాటగిరి లకు కేటాయించారు.

**ఆత్మకూరు మున్సిపాలిటీ రిజర్వేషన్ :** 1వ వార్డు జనరల్,2వ వార్డు ఎస్టీ, 3,4,8,9 వార్డులు జనరల్ మహిళా,5 వార్డు ఎస్సి,6,7 వార్డులు బీసీ,10 వార్డు బీసీ మహిళా కు కేటాయించారు.

**అమరచింత మున్సిపాలిటీ రిజర్వేషన్ :** 1వ వార్డు బీసీ (మహిళా),2,4,5 వార్డులు జనరల్ మహిళా,,3వ వార్డు బీసీ, 6వ వార్డు ఎస్టీ,7వ వార్డు ఎస్సి మహిళా,9వ వార్డు ఎస్సి జనరల్,8వార్డు జనరల్,10 వ వార్డు జనరల్ క్యాటగిరి లకు కేటాయించారు.

**ఐదు మున్సిపాలిటీలో ఛైర్మెన్ రిజర్వేషన్ ఖరారు :** వనపర్తి మున్సిపాలిటీ చైర్మెన్ రిజర్వేషన్: జనరల్ మహిళా, కొత్తకోట మున్సిపాలిటీ చైర్మెన్.బీసీ-మహిళా,పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మెన్.జనరల్ అన్- రిజర్వుడ్,అమరచింత మున్సిపాలిటీ చైర్మెన్.జనరల్ అన్- రిజర్వుడ్,ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మెన్. బీసీమహిళాలను ఖరారు చేశారు.

## మక్తల్‌లో నూతన కోర్టు ప్రారంభం
(మొదటి పేజీ తరువాయి)

మక్తల్ యజ్ఞస్థలమని గుడ్‌గవర్నెన్స్ ప్రతిఒక్కరు పాటుపడాల న్నారు. నారాయణపేట, మక్తల్ మోడల్ కోడ్ కావాలన్నారు. న్యాయమూర్తి మాధవి లతో మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా శాంతియు తంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవాలని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసుపత్రి, రూ. 200 కోట్లతో సమీకృత పాఠశాల మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్ టెన్‌లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్‌ఎస్‌జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మక్తల్‌లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ ఛార్జ్ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, నారాయణపేట ఇంచార్జీ ఎస్పీ టి. శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు దత్తాత్రేయ మక్తల్, దేశాయ్ ప్రకాశ్ రెడ్డి ,న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో ప్రధాన ఘట్టమైన వార్డుల రిజర్వేషన్లను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం సమక్షంలో మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మున్సిపల్ లోని 24 వార్డులలో ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా రిజర్వేషన్లను ఖరారు చేశారు. 21వ వార్డు ఎస్టీ జనరల్, మూడోవారుఅబశ్రీశ్రీ ఎస్సీ మహిళ, 13 ,6 వార్డులు ఎస్సీ జనరల్, 14, 9 ,22 వార్డులు బీసీ మహిళ, 1, 10, 20, 23 వార్డులు బీసీ జనరల్, 4, 7,11,15,17,19 జనరల్ మహిళ, 2,5,8,16,24 జనరల్ కు కేటాయించారు.అదే విధంగా మున్సిపల్ చైర్మన్ బిసి జర్నల్ కు కేటాయించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికలు

**- ఐజ అభివృద్ధిపైనే సామాన్యుడి ఆశలు**

**- ఐజను తక్షణమే రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలనేది ఇక్కడి ప్రజల ప్రధాన డిమాండ్**




**ఐజ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొన్న నేపథ్యంలో, ఐజ పురపాలక సంఘానికి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 121 మున్సిపాలిటీల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 31.4 శాతం అంటే 38 స్థానాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఐజలోని 20 వార్డుల రిజర్వేషన్ల జాబితా కూడా విడుదలైంది. దీని ప్రకారం 1, 13, 16, 19 వార్డులు జనరల్ (ఓపెన్) కేటగిరీలో ఉండగా.. 3, 4, 6, 10, 11, 15 వార్డులు జనరల్ మహిళలకు కేటాయించారు. బీసీలకు 2, 12, 18, 20 వార్డులు, ఎస్సీలకు 5, 7, 8, 14, 17 వార్డులు, ఎస్టీలకు 9వ వార్డు కేటాయించబడ్డాయి. ఈ ప్రకటనతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యాయి. అయితే ఎన్నికల నగారా మోగడంతో పట్టణ ప్రజలు కేవలం ఓట్ల రాజకీయాలకే కాకుండా, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చే నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారు. ఐజను తక్షణమే రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలనేది ఇక్కడి ప్రజల ప్రధాన డిమాండ్. అలాగే విద్యారంగంలో వెనుకబడిన ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్ మరియు మహిళా జూనియర్ కళాశాలల ఏర్పాటుతో పాటు ఎస్సీ, బీసీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు నిర్మించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు ఐజను ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా పార్టీలు బాధ్యత తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, పట్టణంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న నూతన బస్టాండు నిర్మాణం చేపట్టాలని, గద్వాల రైస్ మిల్లు నుంచి కర్నూలు రోడ్డు వరకు కొత్త రింగ్ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. భరత్ నగర్, టీచర్స్ కాలనీ, వేదనగర్ వంటి ప్రధాన కాలనీల్లో సిసి రోడ్లు మరియు ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడం అత్యవసరంగా మారింది. ముఖ్యంగా ఇరుకు రోడ్లలో అక్రమంగా నిర్మించిన మెట్లు, ఇతర కట్టడాల వల్ల రవాణాకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయని, వీటిని నిష్పక్షపాతంగా తొలగించాలని ఓటర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యలను తమ ఎన్నికల ప్రణాళికలో చేర్చి, పరిష్కారానికి హామీ ఇచ్చే వారికే పట్టణ ప్రజలు పట్టం కట్టే అవకాశం కనిపిస్తోంది.

## విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై నాగరాజు





**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలో పెద్ద దగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని చిన్నంబావి మండల ఎస్సై. ఎ నాగరాజు, ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు కుటుంబ సభ్యులకు, బంధువులకు, అవగాహన కల్పించాలని, స్కూల్ లో విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలను ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేమించి వాహ్వానం నడతనడపరాదని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హై స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భర్తను చంపిన భార్య : డి.ఎస్.పి సీఐ పరిశీలన





**గోపాలపేట సూర్య:** కట్టుకున్న భర్తను కడతేర్చి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్లాన్ వేసిన సంఘటన మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో చోటు చేసుకున్నది గ్రామస్తులు ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు ఏదుట్ల గ్రామానికి చెందిన చిన్న మల్లయ్య 40 ఏళ్లు శివమ్మ దంపతులు గత కొంతకాలంగా తరచు గొడవపడే వారిని అయితే గ్రామానికి చెందిన శివమ్మకు వేరే ఒకరితో అక్రమ సంబంధం ఉన్నదని వేధించేవాడని వేధింపులతో విసిపోయిన శివమ్మ తన భర్తను శుక్రవారం రాత్రి పారతో తలపై కొట్టగా మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు అయితే కుటుంబ సభ్యులకు మల్లయ్య మద్యం సేవించి కిందపడి చనిపోయాడని నమ్మించడానికి ప్రయత్నం చేయగా శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గ్రహించి హత్య చేశారని అనుమానంతో అన్న వెంకటయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు సంఘటన స్థలానికి డిఎస్పి వెంకటేశ్వర్లు సీఐ కృష్ణ పరిశీలించారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు : ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకుజిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు అశోక్, జైపాల్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశరు.

## బాలసదన్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర, జూనియర్ సివిల్ జడ్జి మమతా రెడ్డి తో కలిసి శనివారం మహబూబ్ నగర్ జిల్లా లోని టచ్ హోమ్ ను, సన్నిధి చిల్డ్రన్ హోమ్లను లను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు. తగు సూచనలు ఇచ్చారు. టచ్ హోమ్ లో బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం వంటి చట్టాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, పోక్సో చట్టం ద్వారా పిల్లలకు లభించే చట్టపరమైన రక్షణలు గురించి వివరించారు. టచ్ హోం నిర్వాహకులు, సిబ్బంది, పీ ఎల్ వీ రాంచంద్రయ్య గౌడ్, జగపతి రావు మెంబెర్లు పాల్గొన్నారు.

## 24 గంటల మిషన్ భగీరథ నీటి సరఫరా బందు

**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు వాటర్ మెన్లు లకు తెలియజేయడం ఏమనగా, అత్యవసర పరిస్థితుల నిమిత్తం శనివారం సాయంత్రం 5గంటలకి నీటిని ఆపివేయడం జరుగుతుందనీ మిషన్ భగీరథ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు రామ్ రెడ్డి గూడెం దగ్గర లీకేజీ ఏర్పడడం ద్వారా24 గంటలు నీటిని తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

## రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలి

### - మార్కెట్ సెక్రటరీ శివరాజ్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతులు పండించిన తమ పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. శనివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ, కందులను పరిశీలించారు. వేరుశనగ గరిష్ట ధర 9009, మోడల్ ధర 8499, కనిష్ట ధర 6801, కందులు గరిష్ట, మోడల్ ధర, కనిష్ట ధర 66 29 ధర పలికిందని ఆయన తెలిపారు, 150 మంది రైతులు 1429 క్వింటాల వేరుశనగ, కందులను మార్కెట్ యార్డులో విక్రయించడం జరిగిందని తెలిపారు, దళారుల చేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే విక్రయించాలని ఆయన సూచించారు, రైతులు పండించిన పంటను నాణ్యతగా తేమశాతం లేకుండా ఆరబెట్టుకొని తేవాలని, మంచి ధర వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## క్రీడలో ఉన్నత స్థానానికి ఎదగాలి

### - ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** క్రీడల్లో ఉన్నత స్థానానికి ఎదగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన తిరుపతయ్య కుమారుడు అరవింద్ అనే క్రీడాకారుని కి డాక్టర్ పగిడాల శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## పేద ప్రజలకు సేవ చేసిన ప్రజా వైద్యులు మాధవరెడ్డి

### - మాధవరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లెల చిన్నారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన అన్న మాధవ రెడ్డి ఉన్నతంగా చదివి వైద్యులుగా పేద ప్రజలకు సేవ చేశారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి 77వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో అప్పాయిపల్లి రోడ్డులో మాధవరెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేవారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జిల్లెల మాధవరెడ్డి పేరును ఖరారు చేయడం ఆయన చేసిన సేవలకు దక్కిన గౌరవం అని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు కమర్ మియా, అక్తర్, వనపర్తి జిల్లామైనారిటీ అధ్యక్షులు సమద్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

### - మున్సిపల్ కమిషనర్ శశిధర్




**ఆత్మకూరు/ సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సి పాలిటీ రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ శశిధర్ శనివారం తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం పది వార్డులు ఉన్నట్లు, వాటిలో వార్డ్ 1 జనరల్, వార్డ్ 2 ఎస్టి (జనరల్), వార్డ్ 3 జనరల్ (ఉమెన్), వార్డ్ 4 జనరల్ (మహిళ), వార్డ్ 5 ఎస్సీ (జనరల్), వార్డ్ 6 బీసీ ( జనరల్), వార్డ్ 7 బీసీ (జనరల్), వార్డ్ 8 జనరల్ (మహిళ), వార్డ్ 9 జనరల్ (మహిళ) వార్డ్ 10 బీసీ (మహిళ) రిజర్వ్ అయినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా బిసి (మహిళా) రిజర్వ్ రావడం జరిగిందని ఆయన తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ ను అరికట్టాలి జిల్లా పోలీస్ యంత్రాంగం



**జోగులాంబ గద్వాల సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ూతీతీఱజవ ూశ్రీఱజవ" (సురక్షిత ప్రయాణం – క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు జిల్లా వ్యాప్తంగా కంపెనీలు, ఫ్యాక్టరీలు దగ్గర డ్రైవర్ లకు, కార్మికులకు రోడ్డు సేఫ్టీ పై విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి పొరపాట్లు ప్రాణంతకమవుతున్నాయని గుర్తుచేశారు. "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రోడ్డుపై ప్రయాణించే ప్రతి వ్యక్తి క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి జీవితం ఎంతో విలువైనదని, డ్రైవర్ లు, పరిశ్రమల కార్మికులు ట్రాఫిక్ నియమాలు, వాహన ఫిట్నెస్, వేగా పరిమితులు, డ్రైవర్ విశ్రాంతి నిబంధనలు వంటి నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టాలని కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కార్మికులు, డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగా పనిచేసిన పార్ట్ టైం మే గతి



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగా పనిచేసిన నేటికీ పార్ట్ టైం ఉపాధ్యాయులు గానే పనిచేసే దుస్థితి ఏర్పడింది. 2012 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు పర్సన్‌గా నియమించుకొని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సుమారు 6000 మంది ఉపాధ్యాయులను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. తెలంగాణ రాష్ట్రంలో 2500 మంది ఉపాధ్యాయులు తక్కువ జీతాలతో పని చేస్తూ రెగ్యులర్ ఉపాధ్యాయుల కన్నా ఎక్కువ శ్రమిస్తున్నారు. మొదటిగా 4500 జీతంతో పనిచేసి పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. చాలీచాలక జీతాలతో కుటుంబాలు పోషణ లేక భారమై కొంతమంది పార్ట్ టైం ఉపాధ్యాయులు మృతి చెందినట్లు తెలిపారు. కొందరు పదవి విరమణకు సమీపంలో ఉన్నారని చివరి వరకైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావంతో పార్ట్ టైం ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తమకు న్యాయం జరగలేదని వారు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో తమకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి విన్నవించుకుం టున్నారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వివరించారని వారు అన్నారు. తమ ప్రభుత్వములో తమకు ఉద్యోగ బాధ్యతలు అప్పగించారని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే తమకు రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించి తమకు న్యాయం చేయాలని. రూల్స్ రెగ్యులేటర్ ప్రకారము అప్పటి ప్రభుత్వం నియమించినట్లు. అన్ని అర్హతనుండి కూడా పూర్తి ఉద్యోగ బాధ్యత పొందలేని దుస్థితి పార్ట్ టైం ఉపాధ్యాయులకు ఏర్పడిందని వారు తెలిపారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి



**లింగాల, సూర్యన్యూస్:** ప్రజలకు పోస్టల్ శాఖ అందిస్తున్న విలువైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన సదస్సు అంబటి పల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికి వెవెళ్లి పోస్టల్ శాఖలో ఉన్న పొదుపు ఖాతాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా నిత్యం అందుబాటులో ఉండే పోస్టాఫీసులను వినియోగించుకొని పోస్టల్ సేవలు పొందేలా పని చేయాలని సూచించారు. అనంతరం అంబటిపల్లి బిపిఎం రామాంజనేయులు మాట్లాడుతూ ఏడాదికి రూ. 599ప్రీమియంతో రూ. 10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందని ఆ పాలసీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్కీమ్‌కు 18-63 ఏళ్ల వారు అర్హులని అన్నారు. పాము, తేలు కాటు, యాక్సిడెంట్, జారిపడి చనిపోవడం, కరెంటు షాక్, శాశ్వత, పాక్షక అంగవైకల్యం సంబవించిన రూ. 10లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందని చెప్పారు. ఇదేవిధంగా పోస్టల్ శాఖలో వివిధ రకాల పాలసీలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆర్పీఎల్ఐ, పీఎల్ఐ, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ సేవల ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిప్పరాజు మల్లేష్, పోస్టల్ ఎంబిపి లు కురుమూర్తి, రుద్రేష్, మహేష్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి,4 వ వార్డ్ మెంబర్ నరసింహ, గోవింద్, రాజేష్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లిలో సీఎం కప్ క్రీడా సందడి

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఘనంగా టార్చ్ రిలే



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సీఎం కప్ క్రీడా పోటీలకు నాంది పలుకుతూ టార్చ్ రిలే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల నినాదాలు, క్రీడా స్ఫూర్తితో నిండిన వాతావరణంలో టార్చ్ రిలే ప్రారంభమై గ్రామమంతా క్రీడా జోష్‌ను నింపింది. ఈ కార్యక్రమంలో మండల స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వివిధ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన వారు క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడాంశాలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికి ఇది ఒక గొప్ప అవకాశం అని, గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, రాష్ట్రానికి భవిష్యత్ క్రీడాకారులను అందించడంలో సీఎం కప్ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. పెద్దకొత్తపల్లిలో ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలు రాబోయే రోజుల్లో మండలమంతా ఉత్సాహాన్ని నింపనున్నాయి.

సూర్య
www.suryaa.com
ఆదివారం
18 జనవరి 2026

## నేడు క్యాతన్ పల్లికి మాజీ ఎమ్మెల్యే రాక

### - గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు, ఉప-సర్పంచులకు వార్డు సభ్యులకు సన్మానం



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండలంలోని బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు. ఉప-సర్పంచులు. వార్డు సభ్యులకు నేడు ఉదయం 10-00 గంటలకు క్యాతన్ పల్లి గ్రామ పంచాయతీ దగ్గర సన్మాన కార్యక్రమం నిర్వహిచడం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే) యస్. రాజేందర్ రెడ్డి హాజరుకానున్నారు. నూతనంగా గెలిచిన సర్పంచులకు ఉప సర్పంచులకు వార్డు సబ్యులకు ప్రతి ఒక్కరికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్, క్యాతన్ పల్లి సర్పంచ్ కావలి గోవింద్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు .ఉప సర్పంచులు మాజీ వార్డు సభ్యులు కార్యకర్తలు,పార్టీ కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.

## అలంపూర్ ఆలయాల ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**జోగులాంబ గద్వాల సూర్యన్యూస్:** అలంపూర్ లోని శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆలయ ఈవో దీప్తి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు నిర్వహించు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహెూత్సవాలకు కూడా రావాల్సిందిగా కలెక్టర్ ను ఆలయ ఈవో ఆహ్వానించారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ శ్రీనివాసరావు



**ఐజ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పురపాలక కేంద్రంలోని రక్షక భట నిలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప నిరీక్షకులు (ఎస్సై) శ్రీనివాసరావు ఆవిష్కరించారు. స్థానిక విలేకరులతో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను వెలికితీస్తూ, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సూర్య పత్రిక ఒక వారధిలా పనిచేస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతూ పత్రికా విలువలను కాపాడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సి. మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు ఖలీల్, తిరుమల్ రెడ్డి, మోయిన్ పాషా, తాహీర్, సహాయ ఉప నిరీక్షకులు (ఏఎస్సై) భాస్కర్ రాజు, వి. రాజు రవి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎర్రవల్లి సర్పంచ్ భర్త కృష్ణ సాగర్



**ఇటిక్యాల సూర్య న్యూస్:** సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అనిత భర్త కృష్ణ సాగర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఎర్రవల్లి మండలం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నందున గద్వాల షేక్పల్లి రహదారికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రభుత్వం జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల విలేకరి సుధాకర్ సీనియర్ జర్నలిస్ట్ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుపై స్పెషల్ ఫోకస్

### - రూ.400 కోట్లతో చిట్టి బోయిన్‌పల్లి వద్ద ట్రిబుల్ ఐటీకి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన
### - జడ్చర్లకు ట్రిబుల్ ఐటీ కల సాకారం
### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**జడ్చర్ల, , సూర్య న్యూస్ :** జడ్చర్ల సమీపంలోని చిట్టి బోయిన్‌పల్లి గ్రామం వద్ద దాదాపు రూ.400 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ట్రిబుల్ ఐటీ కళాశాల భవన నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్య అందించడంలో ట్రిబుల్ ఐటీ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు కావడం ద్వారా వెనుకబడిన ప్రాంతాల యువతకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 2008లో బాసరలో ట్రిబుల్ ఐటీ కళాశాలకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, నేడు జడ్చర్ల సమీపంలోని చిట్టి బోయిన్‌పల్లి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ట్రిబుల్ ఐటీ కళాశాలకు శంకుస్థాపన చేయడం చారిత్రక సందర్భమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల ముందు తాను విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెడతానని ప్రజలకు హామీ ఇచ్చానని, అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుండడం అభినందనీయమని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గతంలో ఈ స్థలాన్ని జైలు నిర్మాణానికి ప్రతిపాదన వచ్చిన సమయంలో తాను, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి "జైలు వద్దు -- ట్రిబుల్ ఐటీ కావాలి" అని కోరగా, ఆ అభ్యర్థనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ట్రిబుల్ ఐటీ కళాశాల శంకుస్థాపన జరగడం ఆనందకరమని అన్నారు. అలాగే బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి దగ్గర 200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 22 రకాల విద్యా సామగ్రి అందజేస్తూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తోందని తెలిపారు. 2021--22 సంవత్సరంలో జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ఫలితాలు కేవలం 50 శాతం మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 91 శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వ విధానాల విజయానికి నిదర్శనమని ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆకాంక్షించారు.

# కోస్గి మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్‌కు కేటాయింపు

### - ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు
### - అయోమయంలో ఆశావహులు
### - వార్డుల రిజర్వేషన్ల ప్రకటనతో కొందరిలో నిరుత్సాహం




**కోస్గి సూర్యన్యూస్:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు కోస్గి మున్సిపల్‌లో వివిధ వార్డుల రిజర్వేషన్ల ప్రకటనపై పోటీ చేయాలనుకునే ఆశావహులకు నిరాశ కలిగించింది. కోస్గి పురపాలక సంఘం లో మొత్తం 16 వార్డులు ఉన్నాయి.వాటిలో మహిళలకు 8 స్థానాలు కేటాయించగా మిగతా వాటిలో జనరల్ స్థానాలుగా ఎన్నికల సంఘం ప్రకటించింది.16 వార్డులలో 2స్థానాలు ఎస్సి లకు,1స్థానంలో ఎస్టీలకు, బీసీలకు 5 స్థానాలు, 8స్థానాలను జనరల్ స్థానాలుగా కేటాయించారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల వారిగా రిజర్వేషన్లు ఈవిధంగా ఉన్నాయి. 1వ వార్డు( ఎస్సి మహిళ ) 2వ వార్డు (జనరల్ మహిళ )3వ వార్డు(ఎస్సి మహిళ )4వ వార్డు(ఎస్టీ జనరల్) 5వ వార్డు( జనరల్ ) 6వ వార్డు(బీసీ మహిళ) 7వ వార్డు (బీసీ జనరల్) 8వ వార్డు (జనరల్) 9వ వార్డు(బీసీ జనరల్) 10వ వార్డు (జనరల్ మహిళ)11 వ వార్డు (జనరల్ మహిళ) 12 వ వార్డు(బీసీ మహిళ) 13 వ వార్డు(బీసీ మహిళ) 14 వ వార్డు (జనరల్ మహిళ ) 15 వ వార్డు (జనరల్) 16 వ వార్డు (జనరల్ మహిళ) గా రిజర్వేషన్ ప్రక్రియ వెలువడింది.పోటీ చేయాలనుకునే వివిధ పార్టీలకు చెందిన ఆశావహులలో కొంత నిస్తేజం కలిగిస్తే, కొందరిలో ఉత్సాహాన్నీ నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కీలకమైన కోస్గి మున్సిపల్ స్థానంలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దృష్టి సారించింది.16 వార్డులలో బలమైన అభ్యర్థులను నిలబెట్టి చైర్మన్ పీఠాన్ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. గతంలో కోస్గి మున్సిపల్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రతినిత్యం ఉండేది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో చైర్మన్ స్థానాన్ని అధిష్టించాలనే లక్ష్యంతో ఉంది.మరో వైపు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు కూడా తమ అభ్యర్థులను అన్ని వార్డులలో పోటీలో దింపి అధికార పార్టీకి గట్టి సవాలు విసిరేందుకు సిద్ధమవుతున్నాయి. వార్డుల రిజర్వేషన్ ప్రకటనతో కొందరి నాయకులలో నిరుత్సాహం నెలకొంది. ఏది ఏమైనా కోస్గి మున్సిపాలిటీలో ఎన్నికలు రసవత్తరంగా మరనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ పునఃప్రవేశ శుభవేళ





**చిన్నంబావి సూర్య మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహం పునః ప్రారంభ కార్యక్రమంలో శనివారం ఉదయం ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -గడచిపోయిన సంక్రాంతి మీ అందరి జీవితాల్లో సరికొత్త క్రాంతి నింపినందుకు అనందంగా ఉంది.ఈ సందర్భంగా పాఠశాలలు మళ్ళీ పునః ప్రారంభమైన సందర్భంగా ప్రతిఒక్కరికీ అభినందనలు.శుభాభినందనలు.¯ ెలవులు ముగిశాయి.ఇక పరీక్షలే మిగిలాయి.మనకున్న తక్కువ సమయంలో ప్రతి ఒక్కరు మంచిగా చదివి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ర్యాంకు సాధించి,అనుకున్న లక్షానికి చేరువ కావాలని ఆకాంక్షిశీచారు.ఇటీవల వనపర్తి జిల్లా స్థాయిలో ఇఎల్ టివి వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో మన హాస్టల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న సాయి కుమార్ కి తృతీయ స్థానం రావడం గర్వించదగ్గ విషయం.అదేవిధంగా,వనపర్తి జిల్లా సైన్స్ ఫెయిర్ పోటీలో మన హాస్టల్ విద్యార్థుల జట్టుకు రెండవ స్థానం సాధించడం మరో ఘనత.అంతేకాదు,గడచిన జిల్లా స్థాయి అనేక జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో అనేక ర్యాంకులు సాధించడం చెప్పుకోదగ్గ విషయం.ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడ ప్రతి పోటీలో ఉత్సావంతో పాల్గొని మొదటి ర్యాంకు సాధించాలని,,మన చిన్నంబావి మండలం జిల్లాలో చివర్లో ఉండవచ్చునేమో గాని,చదువులో,,సామర్థంలో కాదని నిరూపించాలని అన్నారు. చివరగా,ఇకముందు జిల్లా స్థాయిలోనే కాదు.రాష్ట్ర,జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి,చిన్నంబావి మండలానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డితో పాటు,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో శారీరక దృఢత్వం



**పాలమూరు సూర్యన్యూస్:** కరాటేతో శారీరక దృఢత్వం పెరుగుతుందని ఆరోగ్యంగా ఉండగలుగుతారని మోడల్ బేసిక్ ప్రధానోపాధ్యాయులు ఎంఏ భాషిద్ అన్నారు. శనివారం మహబూబ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్ గ్రౌండ్ లో హనుమాన్ కరాటే అండ్ యోగ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు కోటకద్ర వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామ్ కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కరాటే క్రీడాకారులకు సర్టిఫికెట్లు, బెల్టు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కరాటే విద్యార్థులు పి.గౌతమ్ బ్రౌన్ బెల్ట్ 4వ క్యూ వడ్డీ నరేందర్, మెరూన్ బెల్ట్ స్నిగ్ధ, నందకిషోర్, అభినందన్. విశాల్, సరబ్ శుభాన్ .శ్రీ ప్రణయ్ .రిషికేష్ హర్ష ఎల్లో బెల్ట్ సాధించారు,బి.కవిత, లక్ష్మీనారాయణ గారు, అంజనేయులు , కృష్ణ చైతన్య రమేష్ మరియు తదితరులు పాల్

## రంగాపూర్ గందోత్సవానికి తరలి వెళ్లిన భక్తులు



**లింగాల, సూర్య న్యూస్:** మతసామరస్యానికి ప్రతీక అయిన రంగాపూర్ లోని హజ్రత్ నిరంజన్ షా వలి ఉర్సు ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గంధోత్సవానికి తిలకించిడానికి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు శనివారం భారీగా తరలి వెళ్లారు. నల్లమల ప్రాంతంలో అతి పెద్ద జాతరైన రంగాపూర్ హజ్రత్ నిరంజన్ షా వలి దర్గా ఉత్సవాలలో ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం ప్రకారం శనివారం అర్ధరాత్రి వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో భక్తి ప్రపత్తులతో భక్తులు గందోత్సవాన్ని తీసుకెళ్లి నిరంజన్ షావలి దర్గాలో వివిధ రూపాలలో సమర్పించే గందోత్సవ తంతుని చూడడానికి అదేవిదంగా గందోత్సవంలో పాల్గొన్న అనంతరం కందూరు చేసి తమ ముక్కులను చెల్లించుకోవడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలిసి వివిధ వాహనాలు, ఎడ్లబండ్లలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. గందోత్సవంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం మొదలవ్వనుండగా దర్గాను దర్శించుకుని కందూరు చేసి ఫాతేహా సమర్పించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకొనున్నారు. విందు చేసుకొని ఆరగించి కుటుంబాలతో కలిసి సరదాగా గడిపడానికి తరలి వెళ్లారు.ముస్లింలతో పాటు హిందువులు ఉర్సుకు ఉత్సవాలలో పాల్గొనడానికి వెళ్లారు.

## బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి

### - బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్ధన్

**పాలమూరు సూర్య న్యూస్:** బిసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్ధన్ శనివారం కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలో అత్యధిక మంది బీసీలు ఉన్నప్పటికీ తక్కువ సీట్లకే అవకాశం ఇవ్వడం బీసీలకు అన్యాయం చేయడమేనని తెలిపారు. మొదట 13 మహిళలు, 13పురుషులు అని ప్రకటించినా సామాజిక మాధ్యమాల్లో మాత్రం 12మహిళలు, 11పురుషులకు సీట్లు అని ప్రసారం కావడం పట్ల బీసీలను ఆందోళనకు గురించేస్తుందని పేర్కొన్నారు. మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలో మహిళలకు 13 సీట్లు, పురుషులకు 13 సీట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు విజ్ఞప్తి జేశారు.

## పేట మున్సిపాల్టీ రిజర్వేషన్ ఖరారు

### - పేట చైర్మన్ జనరల్ మహిళ

**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట మున్సిపల్ వార్డు రిజర్వేషన్ లు1 వార్డు జనరల్ 2వార్డు . బీసీ మహిళ.3 వార్డు జనరల్ మహిళ 4 వార్డు జనరల్ 5 వార్డు ఎస్టి జనరల్ ,6వార్డు జనరల్ మహిళ 7 వార్డు ఎస్సీ జనరల్ 8 వార్డుజనరల్ మహిళ 9. వార్డు జనరల్ 10 వార్డుఎస్సీ మహిళ 11 వార్డు జనరల్ మహిళ 12 వార్డుజనరల్ 13 వార్డుఎస్సీ జనరల్ 14 వార్డు వార్డుజనరల్ మహిళ 15 వార్డుబీసీ మహిళ 16 వార్డు జనరల్ మహిళ,17వార్డుబీసీ మహిళ 18 వార్డుబీసీ జనరల్ 19 వార్డుజనరల్ మహిళ 20. బీసీ మహిళ 21వార్డు బీసీ 21జనరల్ 22వార్డుబీసీ జనరల్ 23 వార్డుబీసీ జనరల్ 24 వార్డు జనరల్గా కేటియించినట్లు సమాచారం.

# అభయ ప్రదాత అంజన్న...

### - కోరిన వారి కోరికలు తీర్చుతున్న అభయాంజనేయుడు
### - కొలిచిన వారికి కొంగు బంగారం





**ఊరుకొండ మేజర్న్యూస్:** భక్తులకు అభయప్రదాతగా కోరిన వారికి కోరికలు తీర్చే మహిమాస్వరూపిగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం ఊర్కొండపేట అంజన్న ప్రతి నిత్యం భక్తులతో విశేష పూజలు అందుకుంటున్నారు. ప్రతిమంగళ, శనివారాలలో వారి ఆలయంలో భక్తజనంతో పోటెత్తుతుంది. అభయ ప్రదాత దేవాలయ సముదాయమంటే పావన భూమిగా పేరెన్నికగన్న ప్రాంతం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో వెలసిన అభయంజనేయ స్వామి దేవాలయం అతి పూరతనమైనది. ఇక్కడ ప్రతి నిత్యం స్వామి వారికి తైలాభిషేకం. పంచామృతాభిషేకం, అర్చనలు, తీర్థ ప్రసాదాలు ప్రతి నిత్యం ఉంటాయి. ఇక్కడ సంతానం లేనివారికి సంతానం వ్యాపార ఉద్యోగ అభివృద్ధి కోరికలకు నిలయం. ఇక్కడ రోగ పీడిత దీప జనావలికి ఉపశమనం కలిగించు పవిత్ర దేవాలయంగా ప్రసిద్ధి చెంది నిత్యం అర్చనలతో విరసిల్లుతుంది. కల్వకుర్తి నుండి మహోబూబనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు 3 కిలో మీటరు దూరం నందు ఈ ఆలయం వెలసింది.

**ఆలయ చరిత్ర...** ఈ పవిత్ర ఆలయమునకు మహెూత్తరమైన చరిత్రాత్మక ప్రాశస్తము కలిగి వున్నట్లు కొన్ని చారిత్రత్మక ఆధారములు తెలియుచున్నవి. ఆలయం ఈరువైపుల రెండు కొండలు కలవు. అవి చాల ఎత్తుగా ఉండుటచే వాటిని ఊరుకొండలుగా అనగా పెద్ద కొండలు అని పిలుచుచుండిరి. ఈ కొండల సమీపంలో వెలసిన గ్రామం ఊర్కొండపేట పిలువబడుచున్నది. ఊర్కొండపేట గ్రామం గత కాలంలో సిరిసంపదలతో తులతూగినట్లుగానే కాకుండ గొప్ప వ్యాపార కేంద్రంగా విరసిల్లి సట్లు కర్న కర్చిగా ఇక్కడి ప్రజలు చెప్పుకుందురు. గత వైభవ చిహ్నాములు ఎన్నో పలకరించిన మౌన సాక్షిగా గ్రహంతర్భాగమునందు కనబడుచుండును. ఈ గ్రామమునకు శిరో భూషణ ములే ప్రకాశించు దేవాలయమునకు చరిత్రాత్మక కథాంశం ఈ విదంగా కలదు. భోజరాయలు శివోపాసకులు కాబట్టి గట్టిప్పలపల్లిలో కాళికాదేవి తోపాటు పంచలింగాలను ప్రతిష్టించిరి. వీరి మధ్య సంప్రదాయకులు ఆగ్రామమునందు అంజనేయస్వామి ప్రతిమను ప్రతిష్టింపదలచి తగిన శిలకై వెదుకుచు వచ్చి ఇక్కడ ఊర్కొండపేటపై శిలను కనుగొని ప్రతిమను మంచి ముహూర్తమున తీసుకొని వెళ్తుండగా ఇక్కడ బండి విరుసు విరగడమే కాకుండా స్వామి వారిని ఎంత మంది వచ్చి లేపిన స్వామి వారు లేవలేదు. వారు రాత్రి అక్కడే బస చేశారు. రాత్రి శిల్పికి వచ్చిన కళలో స్వామి వారు ఇక్కడే వెలుస్తారని చెప్పడం జరిగింది. అందుకని ఊర్కొండపేట గ్రామ ప్రజలందరు స్వామి వారికి దేవాలయం ఏర్పాటు చేసి స్వామి వారిని ప్రతిష్టించడం జరిగింది. స్వామి వారి ప్రతిమామూర్తి ఆరు అడుగులు కలిగి కళకా వర్చస్సులతో ప్రకాశించుచుండెను. మరెక్కడ లేని విధంగా అంజనేయ స్వామికి సిందూరం లేపనము లేదు, ఎత్తైన గర్భ గుడి కలిగి విశాలమైన ప్రాకారముతో సత్రములతో చూపరులకు ఆలయ సముదాయము రాజ దర్బార్ సరే కనబడుచుండును. ఈ స్వామి వారికి ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్య తిథులయందు ఘనంగా ఉత్సవాలు జరుగును. ఇక్కడ ఉత్సవ సందర్భంగా ఇక్కడ ప్రాంతమే కాకుండా దూర ప్రాంతాల నుండి కుడా బండ్లు వచ్చి తిరుగును, కోండపై గుండం కలదు.

**శనివారం శకటోత్సవంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు :** మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.. ఈ నెల 17 నుండి 24 వరకు కొనసాగుతాయి.. సోమవారం రాత్రి తెల్లవారితే మంగళవారం రథోత్సవం ఉంటుంది..పరిసర గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాలు అయిన కర్నూల్, హైదరాబాద్, ప్రకాశం, నల్లగొండ జిల్లాల నుండి భక్తులు తరలిరానున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆటో జాతా ప్రారంభం



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిసిస్తున్న కార్మిక,రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆటో జాత చేపట్టినట్లు కార్మిక ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని పండుగ సాయన్న లేబర్ అడ్డాలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ఆటో జాతను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 11 ఏళ్ల బిజెపి పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, కార్మికా రైతు వ్యవసాయ కూలీల అనుకూల చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని విమర్శించారు.శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మార్చి పేదలకు ఉపాధి,తిండి దొరకకుండా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2005 నాటి యూ పీ ఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఉపాధి హామీ నిధుల్లో 40 శాతం రాష్ట్రాలే భరించాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రేపు జిల్లా కేంద్రాల్లో జరిగే సభల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆటో జాతాలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ సంఘాల కార్యదర్శులు ఎన్ కురుమూర్తి, కడియాల మోహన్, భరత్ పాల్గొన్నారు.

# సీఎం టోర్నమెంట్ కప్పు పై పదరలో విద్యార్థుల ర్యాలీ



**పదర. సూర్య న్యూస్:** సీఎం టోర్నమెంట్ కప్పుపై శనివారం నాడు పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిఈటి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి చెడు వ్యసనాల నుండి యువతను మార్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం భాగంగా పదర మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఒలంపిక్ స్థాయికి ఎదగాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషిచేసి యువతను చెడు వ్యసనాల నుండి దూరం చేయడం కోసం ప్రజలందరూ సహకరించాలని పి ఈ టి ఆంజనేయులు కోరారు. ఈనెల 17 నుండి 22 వరకు గ్రామీణ స్థాయిలో టోర్నమెంటు నిర్వహించడం జరుగుతుందని.28 నుండి 31 వరకు మండల స్థాయిలో గవర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని. ఫిబ్రవరి 3 నుండి ఏడు వరకు అసెంబ్లీ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని.10 నుండి 14 వరకు జిల్లాస్థాయిలో ట వర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని.19 నుండి 26 వరకు రాసస్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్ యాప్ లో తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని పి ఈ టి ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో పదర సర్పంచు రాయ ఎల్లమ్మ. ఉప సర్పంచ్ రమేష్. ఎంఈఓ బుచ్చిబాబు. ఎంపీడీవో వెంకటయ్య. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె పుల్యా నాయక్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరట్వాణిపల్లిలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్

### - ప్రమాదానికి గురైన గ్రామపంచాయతీ వర్కర్‌కు రూ.20 వేల ఆర్థిక సాయం



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలం ఈరట్వాణిపల్లి సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఇట్టి టోర్నమెంట్‌లో ఈ పి టి డేర్ డెవిల్స్ టీం మొదటి విజేతగా నిలవగా, ఈపిటి ఛాలెంజర్స్ టీం రెండవ విజేతగా గెలుపొందింది. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న రెండు టీమ్‌లకు అందిన బహుమతులలో నుంచి కొంత భాగమైన రూ. 20,000 నగదును, ఇటీవల కరెంటు ప్రమాదానికి గురైన గ్రామపంచాయతీ వర్కర్ సేవ్య నాయక్కు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, మానవత్వానికి నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఈ రెండు జట్ల కెప్టెన్లు చంద్రశేఖర్, ఆంజనేయులు, గ్రామ సర్పంచి చిట్టి బాలునాయక్, ఉపసర్పంచి గోపాల్ నాయక్, గ్రామ పెద్ద రామచంద్రయ్య గౌడ్, మేనేజ్‌మెంట్ సభ్యులు చంటి నాయక్, రాజేష్, రాజు, రమేష్లు సేవ్య నాయక్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ప్రమాద ఘంటికలను తొలగించిన సర్పంచ్ సురేష్



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు విద్యార్థుల పాలిట ప్రమాద ఘంటికలు గా ఉండేవి. ఇట్టి 11 కెవి విద్యుత్ వైర్లు ప్రాథమిక పాఠశాల ఆవరణ గుండా పాఠశాల మీదుగా వెళ్లడంతో విద్యార్థుల పాలిట మృత్యు శాపంగా ఉండేవి. అలాంటి లెవెన్ కె.వి విద్యుత్ వైర్లకు ఆనుకొని ఏపుగా చెట్లు కూడా పెరిగి ఉండి తరచుగా గాలికి ఆ విద్యుత్ వైర్లకు తగిలినప్పుడల్లా మెరుపులు రాలిపడుతుండేవి. వాటిని చూసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలకు గురయ్యేవారు. ఇట్టి సమస్యను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి బాబు ఎన్ని మార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయేది. సూర్య దినపత్రిక స్కూల్ విజిట్ సందర్భంలో యిట్టి విషయం వెలుగులోకి రాగా నూతనంగా గెలిచిన సర్పంచ్ దేవరపాగ సురేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సర్పంచ్ దేవరపాగ సురేష్, వార్డ్ మెంబర్ రాములు, గ్రామ పెద్దలు నరేష్, దుడుమయ్య లు స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించారు. ప్రమాద ఘంటికలుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని విద్యుత్ శాఖ లైన్ మెన్ మురళీధర్ రావుకు తెలపడంతో ఆయన వెంటనే స్పందించి ప్రమాదఘంటికలను తొలగించి పాఠశాల ఆవరణ వెనక భాగం నుంచి స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను తొలగించారు. అందరి సమన్వయం ఫలితంగా విద్యుత్ వైర్లను తొలగించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ



**పాలమూరు సూర్య న్యూస్:** నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా భారీ బహిరంగ సభ ఉంటుందని, జిల్లాలోని సిపిఐ నాయకులు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మహబూబ్ నాగర్ జిల్లా కార్యదర్శి బ్రుంగి. బాలకిషన్ కోరారు శనివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయం సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, 40 దేశాల నుండి కమ్యూనిస్టు అగ్ర నాయకులు ప్రతినిధులు గా హాజరు అవుతున్నారని బహిరంగ సభ కు ఊరు, వాడ, పల్లె, పట్టణం నుంచి కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత తరలి రానున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కో -కన్వీనర్ మెట్టు మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్,శ్రీను,వీరేశ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల సమస్యలే పార్టీల ఎజెండా కావాలి

### - ఐజ అఖిలపక్ష కమిటీ డిమాండ్

### - అభివృద్ధి పనులపై అఖిలపక్షం అత్యవసర సమావేశం





**ఐజ సూర్య న్యూస్ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ వ్యక్తిగత ఎజెండాలను పక్కన పెట్టి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఐజ అఖిలపక్ష కమిటీ స్పష్టం చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష కమిటీ అత్యవసర సమావేశంలో నాయకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐజ పట్టణానికి అత్యంత అవసరమైన నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని, ఐజను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యా పరంగా వెనుకబడిన ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, మహిళా జూనియర్ కళాశాలలతో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఐజను నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేసేలా ఆయా పార్టీలు బాధ్యత తీసుకోవాలని కోరారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా గద్వాల రైస్ మిల్లు రోడ్డు నుండి కర్నూలు రోడ్డు వరకు కొత్త రింగ్ రోడ్డు నిర్మించాలని, దుర్గా నగర్, టీచర్స్ కాలనీ, భరత్ నగర్, వేదనగర్, మాదిగ వాడ, మాల పేట వంటి ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు వేసి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పట్టణంలోని ఇరుకు రోడ్లలో రవాణాకు అడ్డంకిగా మారిన అక్రమ నిర్మాణాలను, మెట్లను ఎలాంటి తారతమ్యాలు చూడకుండా తొలగించాలని పేర్కొన్నారు. తాము గుర్తించిన ప్రజా సమస్యలను కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్తామని, రాజకీయ పార్టీలు వీటిపై స్పందించి తమ మేనిఫెస్టోలో చేర్చాలని అఖిలపక్ష కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ పిలుపు




**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను తెచ్చినందుకు నిరసనగా ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా లోని వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిరసనప్రదర్శనలకు ఇచ్చిన పిలుపు మేరకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ బిల్లు, 100% విదేశీ పెట్టుబడులను ఎల్ఐసి లోకి అనుమతించే చట్టాన్ని విరమించుకోవాలని చేస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి ,ఆశ, గ్రామపంచాయతీ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు కూడా నిరసన ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేసి గతంలో రైతు వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిన విధంగా ఈ చట్టాలను కూడా రద్దు చేయాలని ప్రజలు అధిక సంఖ్యలో తమ నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు పొదిలి రామయ్య కూడా ప్రకటన తెలిపిన వారిలో ఉన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను నిలిపివేయాలి-దళిత గిరిజన సంఘాలు డిమాండ్




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రకారం ఎస్టీలకు 10% మరియు ఎస్సీలకు 15% రిజర్వేషన్ల పరంగా డివిజన్ల రిజర్వేషన్లు కేటాయించకపోవడం వలన మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి మరియు సి డి ఎం ఎ రాష్ట్ర కమిషనర్ కు శనివారం దళిత, గిరిజన సంఘాల ఫిర్యాదు చేశాయి. హైదరాబాద్లో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణలో రిజర్వేషన్ల ఖరారు మరియు వార్డుల విభజనలో దళిత, గిరిజన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ వివిధ దళిత, గిరిజన సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. రిజర్వేషన్ల లోపం జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు కేటాయించాల్సిన సీట్లలో తీవ్ర అన్యాయం జరిగిందని, రోస్టర్ పాయింట్ల అమలులో పారదర్శకత లేదని సంఘాలు ఆరోపించాయి. వార్డుల విభజనపై అభ్యంతరం కార్పొరేషన్ పరిధిలోని వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా లేదని, దళిత, గిరిజన ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఉద్దేశపూర్వకంగా విడదీసి వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితా సవరణ 2026 మున్సిపల్ ఎన్నికల కోసం సిద్ధం చేసిన ఓటరు జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, అర్హులైన అనేకమంది దళిత, గిరిజన యువత పేర్లు గాలికి వదిలేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించే వరకు మరియు సమగ్రంగా రిజర్వేషన్లు ఖరారు చేసే వరకు మహబూబ్నగర్ కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు కాడ మంజనేయులు - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కంచెమి లక్ష్మణ్ - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్, దేవసోత్ లక్ష్మణ్ నాయక్-అధ్యక్షులు జిల్లా గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్, రామావత్ రవి రాథోడ్ అధ్యక్షులు గిరిజన విద్యార్థి సేవా సంఘం ,రూడావత్ రమేష్ నాయక్ - గిరిజన సేవా సంఘం సీనియర్ నాయకులు, తోకల కృష్ణయ్య - స్వేరోస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు, జి.గంగాధర్-బహుజన సమాజ్ పార్టీ మహబూబ్నగర్ జోనల్ ఇంచార్జ్, ఎల్.రమేష్- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, మూడాత్ ప్రతాప్ నాయక్- ప్రధాన కార్యదర్శి జిల్లా గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్, వి.కిషన్ పవర్ - కోశాధికారి జిల్లా గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్, శివ నాయక్ - బీజేపీ రాష్ట్ర నాయకులు, కాశి పోగా ప్రసాద్, ధర్పల్లి రాజు- మాల మహానాడు మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పాలమూరు పర్యటన సందర్భంగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** సీఎం పాలమూరు పర్యటన సందర్భంగా భూత్పూర్ సమీపంలో నిర్వహించనున్న బహిరంగ సభకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అదేవిధంగా పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సూచన మేరకు అచ్చంపేట మారుతీ నగర్ 20వ వార్డు మరియు 12వ వార్డు లక్ష్మణ్ మహబూబ్ అలీ మక్బూల్, శేఖర్, శ్రీను, ఆరిఫ్, మహిళ నాయకురాలు సుశీల,మహిళలతో కలిసి సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చూచి రాతకు పాల్పడితే కఠిన చర్యలు



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఫార్మసీ కాలేజీ లో కొనసాగుతున్న బీఫార్మసీ 5 మరియు 7 వ సెమ్ పరీక్షలను పరీక్ష ల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ శనివారం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.చూచిరాతకు పాల్పడితే చర్యలు తప్పవని, అదేవిధంగా పరీక్ష హాలులో ఏమైనా సమస్యలుంటే చీఫ్ సూపరింటెండెంట్ దృష్టికి తేవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి కాంత్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



**కోడేరు, సూర్య న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహ నిధి కింద చొప్పరి పార్వతమ్మ కి 42,000/వేలు మరియు గోసుల కృష్ణ కి 18,000/ రూపాయలను మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కొత్త రామ్మోహన్రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురభి చలపతిరావు, దురెడ్డి సురేందర్ రెడ్డి, ఆది రాజు, వల్లెపు రమేష్, సోషల్ మీడియా విష్ణు, సురేష్ యాదవ్, ఆదికిరణ్, పుట్ట రాము, కురుమయ్య , ధర్మయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్స్ కింద చెక్కులను అందజేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### కాలి బూడిదైన నగలు నగదు ఇంటి సామాగ్రి



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న బంద పల్లి అలివేల ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోగా పూర్తిగా నష్టం వాటిల్లింది.ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఇల్లుపూర్తిగా దగ్ధమైగృహోపకరణాలు బంగారం వెండి వస్తువులు నగదు ముఖ్యమైన పత్రాలు దగ్ధమయ్యాయి. పండుగకు తల్లి గారి ఇంటికి వెళ్లిన సమయంలో ఇలాంటి ఘటన జరిగిందని దుఃఖంతో బాధితురాలు అలివేలు తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్నీ కోల్పోయిన నిరుపేదను ఆదుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి విషయంపై సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ ఐ మహేష్ తెలిపారు.

## చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీచైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం గ్రామ సర్పంచ్ సువర్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ నూతన చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బాలు సభ్యులుగా పర్వతాలు, శైలజ, రామాంజనేయులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ గొల్ల మహేష్



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బొగ్గుల ఆదాము వయసు (72) సంవత్సరాలు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.శనివారం విషయం తెలుసుకున్న సర్పంచ్ గొల్ల మహేష్, మృతుని నివాసానికి చేరుకొని బొగ్గుల ఆదాము పార్థివ దేహం పై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చు నిమిత్తమై 5వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భం లో నాయకులు అశోక్, మద్దిలేటి,వెంకటేష్,హెచ్.మహేష్, మత్తయి తదితరులు వున్నారు.

## బాధితుడికి పరామర్శ



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మిద్దె రాజు తండ్రి హనుమంతు ప్రమాదవశాత్తు కింద పడడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వృద్ధాప్య సమస్యతో బాధపడుతున్న హనుమంతుకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ద్యాగ శ్రీశైలం, యాప చెట్టు లాలు, సహనందు, జయకృష్ణ తదితరులు ఉన్నారు.

## సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం చిట్టబోయిన పల్లిలో ట్రిబుల్ ఐటీ కళాశాల భవనం శంకుస్థాపన కార్యక్రమం అనంతరం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఏఎంసీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,భూపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,వాసు యాదవ్,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## అచ్చంపల్లిలో దారుణ ఘటన మహిళపై కత్తితో దాడి,



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మండలం అచ్చంపల్లి గ్రామంలో మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన, శనివారం చోటు చేసుకుంది మద్దూరు మండలం అచ్చం పల్లి గ్రామానికి చెందిన అంజమ్మ పై, కత్తితో అదే గ్రామానికి చెందిన అంబటి లక్ష్మణ్, తీవ్రంగా దాడి చేసి, స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు స్థానికులు సమాచారం ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ప్రస్తుతం అంజమ్మ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పాలమూరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం తప్పనిసరి

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు



**జోగులాంబ గద్వాల సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని టిఎన్జిఓ హాల్లో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ మీటింగ్ జిల్లా అధ్యక్షులు సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టు హక్కులను కాపాడుతూ జర్నలిస్టు న్యాయంచేసేలా ఎన్నో ఉద్యమాలు చేస్తూ జర్నలిస్టులకు వెన్నంటే ఉండే ఏకైక యూనియన్ మన టి డబ్ల్యూ జేఎఫ్, జిల్లాలో కొత్త కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత మొదట మీటింగ్ ఏర్పాటు చేసుకున్నాము టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ సభ్యత్వం 200 రూపాయలు సభ్యత్వ నమోదు చేసుకోవాలని వర్కింగ్ జర్నలిస్టులకు తెలియజేశాడు. వర్కింగ్ జర్నలిస్టు ప్రతి ఒక్కరూ టీ డబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ మెంబర్ కాశ పోగు జాన్, కార్యదర్శి డి వెంకటన్న, ఉపాధ్యక్షులు తిరుమలేష్, ఎం రాముడు, వీరన్న చారి, ఈసీ సభ్యులు లవకుశ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు రామన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ రాఘవ గౌడ్ తదితరులు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది



**కోడేరు, సూర్య న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని కొండ్రావుపల్లి గ్రామ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు అన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా కొండ్రావుపల్లి గ్రామ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పెద్దగట్టు దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన పెద్ద గట్టుకు రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ఆకలి దప్పులు తీర్చేందుకు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. దాతల సహకారం తో ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగిస్తామని అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెమోని పుల్లయ్య, సోమ మల్లయ్య, సాయి కుమార్, రాకేష్ శెట్టి, ఆంజనేయులు, రమేష్ గౌడ్, కృష్ణ, అశోక్ ,కేశవులు, శివ కుమార్, వినోద్,కార్తీక్, కొమ్ము బాలపీర్, ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, సునీల్, రామకృష్ణ గౌడ్, శివ, బన్నీ, చందు, సుశాంత్, భరత్, శివ,శంకర్, పుట్ట రామ్, లోకస్వామి తదితరులు ఉన్నారు.

## మేయర్ అభ్యర్థిగా బిసి మహిళకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ తొలి మేయర్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించడం పట్ల బీసీ సమాజ్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. మహబూబ్ నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ప్రకటించినప్పటి నుండి కార్పొరేషన్ కు తొలి మేయర్ గా బీసీలకు కేటాయించాలని చాలా సందర్భాల్లో ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగిందని, ప్రభుత్వం బీసీ మహిళను మేయర్ గా ప్రకటించడం పట్ల బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మొదల శ్రీనివాస్ సాగర్ సంతోషం వ్యక్తం చేశారు. గతం నుంచి మహబూబ్ నగర్ నియోజకవర్గం బీసీల నియోజకవర్గంగా ఉన్న సందర్భాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వం బీసీ లకు కేటాయించడంతో వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు కూడా ఈ ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు.

# భవిష్యత్తుకు "విద్యే "మూలం...

## - అదే మా ప్రభుత్వ ప్రాధాన్యత
## - సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి



**జడ్చర్ల, సూర్యన్యూస్:** విద్యార్థి లోకానికి నాన్యమైన, ఉన్నత విద్యను అందుబాటు లోకి తేవడమే ప్రభుత్వ లక్ష మని రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మహ బూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మం డలం చిట్టెబోయిన్ పల్లి వద్ద మంజురైన ఐఐటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా ర్థులతో ఇంటరక్ట్ అయ్యారు. పలువురు విద్యార్థులు కూడ సీఎం ను ఉద్దేశించి పలు ప్రశ్న లు సంధించి సభికులను ఆనం ద పరిచ్చారు. ప్రభుత్వ బడిలో చదువుకుని రాష్ట్ర సీఎం కావ డం పట్ల ఐఐటీ విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందుకోసమేనా వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో లా కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు. రూ. 400 కోట్లతో ఐఐటీ భవన నిర్మాణం చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఇది కాక రాష్టంలో ఒక్కో నియోజకవర్గానికి రూ. 200 కోట్లు కేటాయించి యంగ్ ఇండియా ఇంటర్ నేష్నల్ స్కూల్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రాష్టంలో మొదటి సీఎం బూర్గుల రామకృష్ణారావు విద్య, వైద్యానికి మెదటి ప్రాధాన్యత కల్పించడం జరిగిం దని తెలిపారు. దేశానికి మొద టి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు కూడ విద్య, వైద్యా నికి ప్రాధాన్యత కల్పించి నాగా ర్జున సాగర్, శ్రీశైలం వంటి ప్రాజె క్టుల నిర్మాణాలు చేపట్ట డం జ రిగిందని తెలిపారు. ఈ క్రమం లోనే తమ ప్రభుత్వం కూడ విద్య, వైద్యానికి ప్రముఖ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడ ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచేందుకు భూములు లేవు సీలింగ్ యాక్ట్ అమలులోకి తీసుకురావడం వలన ప్రభు త్వ భూములన్నీ గతంలోనే పేదలకు పంచడం జరిగిందని, దీని కారణంగానే రాష్టంలో పేద లకు పంచేందుకు భూములు లేవు, కనీసం పేదల ఇండ్లకు సంబంధించి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడ అవకాశాలు కష్టంగా ఉంది. తమ దగ్గర ఉన్నది ఒక్కటే విద్య. విద్యను విద్యార్థి లోకానికి పంచడమే మా ప్రభుత్వ ప్రథమ లక్షమని అంటూనే.. అవగాహనతో విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదువుకుంటే భవి ష్యత్తు మీదేనని సీఎం రేవంత్ అన్నారు. ఐ ఏ ఎస్,ఐ పి ఎస్ తో పాటు సైన్టిస్టులు, పారిశ్రామి క వేత్తలుగా సమాజంలో రా నించాలంటే తెలంగాణ విద్యా ర్థులు ముందుండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజన ర్సింహా, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అని రుద్ రెడ్డి, ఫర్ణికరెడ్డి, మేఘా రెడ్డి, కసిరెడ్డి నారా యణ రెడ్డి, మధుసూద న్ రెడ్డి, శంకర్, ప్రణాళిక సం ఘం ఉపాధ్య క్షులు చిన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమా ర్, జడ్చర్ల మార్కెట్ చైర్ పర్స న్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పు ష్పలత, పలువురు నాయ కులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి పట్టణం, వనపర్తి మండలం, పెబ్బేరు పట్టణం, పెబ్బేరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి శనివారం చెక్కులను పంపిణీ చేశారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వనపర్తి మండలం మరియు పట్టణానికి సంబంధించి 36 మంది లబ్ధిదారులకు,పెబ్బేరు పట్టణం మరియు మండలం లబ్ధిదారులకు మంజూరైన 36 చెక్కులను మొత్తం 72 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు గాని, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులకు గాని పైరవీ కారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య పాల్గొన్నారు.

## బీసీలకు మున్సిపల్ కార్పొరేటర్‌లో చుక్కెదురు



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** బీసీ మహిళలకు 13 ,బీసీ పురుషులకు 13 కార్పొరేటర్లు ప్రకటించి ఈరోజు మళ్లీ బహుజనులకి కయ్యం పెట్టిందని బిసి మేధావుల సంఘం కార్యదర్శి శనివారం నందెల్లి ప్రభాకర్ అన్నారు.అధికార పార్టీ వాళ్లు కామారెడ్డిలో చెప్పిన మాట తుంగలో తొక్కి ఈరోజు మళ్లీ బీసీలకు అన్యాయం చేస్తూ ఉన్నారని ప్రభాకర్ అన్నారు.బీసీలకు రావాల్సిన వాటా ఇవ్వమని అనేకసార్లు ప్రభుత్వానికి వినియోగించుకున్న బీసీ డిక్లరేషన్ కమిటీకి వినతి పత్రాలు ఇచ్చి రాష్ట్ర బంద్ ప్రకటించి ఇంత చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదు మళ్లీ బీసీలకు అన్ని చేస్తున్నామని చెప్పి నమ్మబలికి ఈరోజు మహబూబ్నగర్ పట్టణంలో కార్పొరేషన్ ఎన్నికల్లో మరోసారి కపట ప్రేమను నిరూపించుకుందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ఈరోజు బీసీల జనాభా దామాషా ప్రకారంగా రావలసిన కార్పొరేటర్లు సంఖ్యలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు రావలసిన కార్పొరేటర్లు మహిళలను మరియు పురుషులను దృష్టిలో పెట్టుకొని చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ తెలియజేశారు .లేనిపక్షంలో 60 కార్పోరేషన్లకు జనరల్ గా నిలబడి తమ సత్తా చూపించవలసి వస్తుందని అన్నారు.ఇప్పటికే గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ చేసిన పనికి బీసీలు తిరగబడి లెక్క చూయించారు .ఇప్పటికైనా ప్రజా చేత ఎందుకో పడ్డ ప్రజా నాయకులు దృష్టి సవదించాలని బీసీ మేధావుల సంఘం మహిళా నాయకురాలు లక్ష్మీదేవి ఒక ప్రకటన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకురాలు అక్బర్ బేగం ,రాజు ,రామ్ చందర్ జి ,కావ్య ,శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీపు జాతా ప్రారంభం



**పాలమూరు సూర్య న్యూస్:** సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కార్మిక కర్షక పోరుయాత్ర- జీప్ జాతాను శనివారం భూత్పూర్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును,విత్తన సవరణ బిల్లును భీమా రంగంలో ప్రవేశపెట్టిన 100 శాతం ఎఫ్ డి ఐ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూత్పూరు,మూసాపేట అడ్డాకల్ మండల కేంద్రాలలో జీపు జాత కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ, లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించనున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వికురుమూర్తి, గ్రామపంచాయతీ మండల నాయకులు జి నారాయణ,అల్లిపురం మైబు, మీసాల వెంకట య్య, రామకృష్ణ,సంకలమర్ది నాగన్న పాల్గొన్నారు.

# రెండో సారి మహిళకు వనపర్తి మున్సిపల్ పీఠం

**- 2000లో తొలిసారి మహిళా చైర్ పర్సన్‌గా ప్రమీలమ్మకు అవకాశం**

**- 25ఏళ్ల తర్వాత మరోసారి మహిళకు పురపాలక పీఠం**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీ ఏర్పడిన 25ఏళ్ల తర్వాత మరోసారి మహిళకు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పీఠం దక్కనుంది. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నాటి నుంచి 2000లో చైర్ పర్సన్ పీఠం మహిళకు దక్కగా.... తాజాగా విడుదలైన 2026 మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ జాబితాలో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ స్థానం 'జనరల్ మహిళ'గా ఖరారవడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది. 2000లో మొదటి మహిళా చైర్ పర్సన్ గా ప్రమీలమ్మ గ్రామ పంచాయితీగా ఉన్న వనపర్తి 1984లో మున్సిపాలిటీగా ఏర్పడింది.1987లో మున్సిపాలిటీ ఎన్నికలు తొలిసారిగా జరిగాయి.అయితే ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్‌గా బి. లక్ష్మయ్య మున్సిపల్ పీఠం దక్కించుకున్నారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మహిళా జనరల్ గా రిజర్వేషన్ ఖరారు అయింది. ఈ ఎన్నికల్లో రిటైర్డ్ టీచర్ అయిన ప్రమీలమ్మ చైర్ పర్సన్ పీఠాన్ని చేజిక్కించుకున్నారు. మళ్లీ 25ఏళ్ల తర్వాత వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ స్థానం 'జనరల్ మహిళ'గా ఖరారవడంతో రాజకీయ వర్గాల్లో చర్చమొదలయింది. తొలిసారి 1987 మున్సిపాలిటీ ఎన్నికల్లో 27వేల ఓటర్లు ఉండగా.. ఇప్పుడు 33వార్డులకు కలిపి 69వేల ఓటర్లకు ఉన్నట్లు అంచనా.

## పియులో బాలికల వసతి గృహానికి సిఎం శంకుస్థాపన



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయంలో 20 కోట్లతో కోట్లతో కొత్తగా నిర్మించబోయే గిరిజన బాలికల మరియు బాలుర వసతి గృహములకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు, డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ ప్రిన్సిపాల్ ఇంజనీరింగ్ కాలేజ్ డాక్టర్ ఎన్. చంద్ర కిరణ్ ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి ,న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. మాళవి ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ,చీఫ్ వార్డెన్ డాక్టర్ మనేమోని కృష్ణయ్య రాష్ట్ర ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757